876) కాంభోజి

***************************************************************************

శ్రీఅన్నమాచార్య సంకీర్తనములు (ద్వితీయ భాగము - 1000 కీర్తనలు)
*Documented by: Sree Rama Chandra Murty Sistla (Sree Sistla)*

***************************************************************************

ప॥ ఏమిసేయుదునమ్మ యిన్నియును నిటుగూడె। తామసపుప్రేమ వేదన బాయనీదు॥

చ॥ కినిసి నేసొలసి పలికెద నంటినా యతని-। నెనయు దడబాటు నోరెత్తనీదు।
చెనకి యలపార జూచెద నంటినా యతని-। కనుగవ జలంబు సరుగన జూడనీదు॥

చ॥ కిందుపడి కదిసి మ్రొక్కెద నంటినా యతని-। నంది పరవశము చేయాడ నీదు।
డెందంబు మఱచి యుండెద నంటినా యతని-। జెందిన తలపు మఱచియు మఱవనీదు॥

చ॥ తిరువేంకటేశు బొందితినంటినా యతని-। దొరతనము నాగరిమ దోచనీదు।
సిరిదొలకు రతుల నలసితి నంటినా యతని-। సరసంబు వేడుకల చాలించనీదు॥